# లింగంపర్తి లో అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే వరుపుల.






**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 28:** లింగంపర్తి గ్రామం నంది సెంటర్లో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు శనివారం ఆవిష్కరించారు. మండల పరిధి లింగంపర్తి గ్రామంలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం పునర్ నిర్మించబడింది. విప్లవ వీరుడు అల్లూరి విగ్రహాన్ని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు స్థానిక ప్రజల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే పార్టీ జెండాను ఆవిష్కరించి, విగ్రహావిష్కరణ చేశారు. అల్లూరికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ భారతదేశస్వాతంత్ర ఉద్యమంలో మన్యంలో గొప్పచరిత్ర సృష్టించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. అతి చిన్నవయసు లో సీతారామరాజు బ్రిటీష్ పాలకులతో రాజీలేని పోరాటం చేసిన మహనీయుడు అన్నారు. మన్యం ప్రజలకు స్వేచ్ఛ హక్కుల కోసం ఉద్యమం చేసిన గొప్ప విప్లవ వీరుడని కొనియాడారు. కోసిరెడ్డిగణేష్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన్యం అగ్గి పిడుగు, విప్లవ జ్యోతిఅని మన్యంలో ఉద్యమం చేస్తున్న సమయంలో బ్రిటిష్ పాలకులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన గొప్ప మన్యం వీరుడని అన్నారు. అలాంటి ఉద్యమకారున్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడిశెట్టి వీరబాబు,సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గండేటి నాగమణి, సహాయ కార్యదర్శి కందుల ప్రసాద్ ,కందుల క్రాంతి కుమార్, గిరిజన సంఘం నాయకులు సోమల కుశల, బేడుగు రాఘవ, నాగులపల్లి సంక్రు, మసిరపు రాజారావు, వల్లి కొండలరావు, మాడెం బాబురావు, కమిటీ నాయకులు పితాని శ్రీను ,ఆలమూరి సుబ్బారావు, గోళ్ల శ్రీనివాసరావు, పితాని బాబ్జి, కురువేళ్ల వెంకట పద్మరాజు, కర్రీ వీర రాఘవులు, నక్క రాజారావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పదవి బాధ్యత దైవ అనుగ్రహం






ప్రజా సేవ చేయడం అదృష్టం
ఎంపీపీ సిహెచ్ దొరబాబు

**గండేపల్లి, పెన్ పవర్, మార్చి, 28:**పదవి బాధ్యతతో ప్రజా సేవ చేయడం ఒక అదృష్టమని గండేపల్లి ఎంపీపీ చెలగల దొరబాబు అన్నారు. సర్వసభ్య సమావేశంలో భాగంగా శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హరికృష్ణ సత్యారెడ్డి అధ్యక్షతన జరగగా ఎంపీపీ చలగల దొరబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెలగల దొరబాబు మాట్లాడుతూ పదవి కొంతమందిని వరుస్తుందని అది దైవ అనుగ్రహం అన్నారు గ్రామాలలో సర్పంచులు పదవీకాలంలో ప్రజలకు ఎన్నో సేవలు అందించారని కొనియాడారు . ముఖ్యంగా ప్రభుత్వం ఆర్థిక సమస్యల లో ఉన్నప్పటికీ సర్పంచులు ప్రజలకు సేవలు అందించడంలో ముందు ఉండడం విశేషం అన్నారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక చేయూతను అందించడంలో సమయం పట్టినప్పటికీని ప్రజలకు సేవలు అందించడంలో గ్రామ సర్పంచుల ప్రజలకు అందించిన సేవలు అభినందించాలన్నారు. ఈ సమావేశంలో అన్ని మండల శాఖ అధికారులు హాజరై వారి శాఖల ద్వారా ప్రజలకు విద్య సేవలను తెలియజేశారు. అనంతరం వచ్చే నెల రెండవ తేదీ సర్పంచుల పదవీకాలం ముగిడియంతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సన్మాన కార్యక్రమాలను ఎంపీపీ చలగల దొరబాబు, జడ్పిటిసి పరిమి బాబు మంగతాయారు, మండలంలో ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు ఆధ్వర్యంలో ప్రతి సర్పంచ్ కు పూలుమాలవేసి దృశ్యాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో పాటు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

# ఏలేశ్వరంలో బిజెపి కార్యకర్తలకు శిక్షణా తరగతులు.






బిజెపి అంటే క్రమశిక్షణకు మారుపేరు గా నిలవాలి.

**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 28:** స్థానిక బిజెపి కార్యాలయంలో రెండు రోజులుగా బిజెపి కార్యకర్తలకు తరగతులను నిర్వహించారు.

ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పైలా సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసులో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నాయకులకు కార్యకర్తలకు శిక్షణ తరగతులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందు రోజు సాయంత్రం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ పార్టీ ఆఫీసులో కలుసుకొని రాత్రి అక్కడే బస చేశారు. ఈరోజు ఉదయం తెల్లవారుజామునే యోగా ఆసనాలు వేశారు. భారతీయ జనతా పార్టీ జిల్లా నుంచి వచ్చిన పెద్దలతో వివిధ అంశాల గూర్చి బిజెపి విశిష్టత గురించి సవివరంగా వివరించారు. బిజెపి అంటే క్రమశిక్షణకు మారుపేరని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఏలేశ్వరం అర్బన్ మండలాధ్యక్షుడు పైల అయ్యప్ప ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షుడు నీలి సురేష్, జిల్లా నాయకులు కుండల సాయికుమార్, సింగిలీదేవి సత్తిరాజు, ఉమ్మిడి వెంకట్రావు, డి,వీఎస్ రాజు, గంగాధర్ లతోపాటు చింతల పాండవులు, కర్రోతు గణేష్, పొన్నాడ సత్తిబాబు, రౌతు వెంకన్న బాబు, సామంతుల భక్తాంజనేయ, పొట్లూరి అప్పారావు, గండేటి వేణు, కూరాకుల రాజా, నీరుకొండ సత్యనారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు సొసైటీ లను వినియోగించుకోవాలి

**అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 28:**రైతులు సొసైటి ద్వారా సేవలను పొందాలని త్రిసభ్యకమిటి చైర్మన్ దొమ్మేటి సురేష్ అన్నారు.

మండలంలోని పుల్లేటి కుర్రు సొసైటీ లో మహాజన సభ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముక్య అతిధిగా పాల్గొన్న డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీడైరెక్టర్ పత్తిదత్తుడు మాట్లాడుతూ రైతుల పథకాల గురించి వివరించారు. అనంతరం పత్తిదత్తుడు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాసరి వీరవెంకటసత్యనారాణ, పబ్బినీడి రాంబాబు, దొమ్మేటి సురేష్ కుమార్, యర్రా గణపతి రావు, కొప్పిశెట్టి ఆనంద ప్రసాద్, పెదపూడి శ్రీనివాసరావు, త్రిసభ్యకమిటి సభ్యులు పెచెట్టి శివ సత్య హరిబాబు, గోలగోటి వీర సత్యనరేష్ , రైతులు ఆడబాల రాజ్ మోహన్, బొక్క సత్యనారాయణ నూకపెయ్యి చిన్న, మాదిరెడ్డి పుల్లయ్య ,వాడ్రేవు శ్రీరామచంద్రమూర్తి, బొక్క ధర్మారావు, కత్తుల వరాల బాబు ,చుట్టూరి హరికృష్ణ , బీర నరసింహమూర్తి,అందే సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 31న రామచంద్రపురంలో భారీ జాబ్ మేళా

**అమలాపురం/అంబాజీపేట, ఎన్ పవర్, మార్చి 28:**డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఞూూణజ), ఎంప్లాయిమెంట్ మరియు 'వికాస' సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన రామచంద్రపురం నియోజకవర్గంలో భారీ జాబ్ మేళా నిర్వహించనున్నారు. రామచంద్రపురం శ్రీనివాస శైల ఐటిఐ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు 10 ప్రముఖ కంపెనీలలో 380కి పైగా ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని ఉదయం నుండి ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయన్నారు.

ఈ సందర్భంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డి. హరిశేషు మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సువర్ణావకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చునన్నారు.

## రైతులకు అండగా సహకారం సంఘాలు




**అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 28:**వ్యవసాయాభివృద్ధి కి ప్రభుత్వం అధిక ప్రధాన్యత నిస్తుందని రైతులకు సేవలందించడమే సహకార సంఘాలు పనిచేస్తున్నాయని త్రిసభ్యకమిటి చైర్మన్ అరిగెల సూర్యనారాయణ మూర్తి సూరిబాబు అన్నారు. సంఘ మహాజనసభ సమావేశం సంఘ సిఈవో కుంపట్ల అయ్యప్ప నాయుడు అధ్యక్షత న శనివారం జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ రైతులకు సేవలు అందించేందుకు సహకారసంఘాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కౌశిక అభివృద్ధికి రివిట్మెంట్ కు నీటిపారుదలవశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కు ప్రతిపాదన లు అందచేసామని రైతులకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

బికెఎస్ నాయకులు ముత్యాల జమ్మిలు మాట్లాడుతూ రైతుల పంట నష్టానికి భీమా సౌకర్యం కల్పించాలని గత ప్రభుత్వం సమయానకి భీమా చెల్లించకపోవడంతో అకాల నష్టాలకు రైతయలు తీవ్రమైన నష్టానికి గురయ్యారని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఆత్మా డైరెక్టర్ పత్తి దత్తుడు మాట్లాడుతూ రైతులు సంక్షేమ నుండి సపద సృష్టించి ఆర్దిఉలక అభివృద్ధి చెందాలని ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించిందని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం మాచవరం గ్రామ సర్మంచ్ నాగాబత్తుల శాంతకుమారి సబ్బారావులను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమం లో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి బూడిద వరలక్ష్మి, దాసరి వీర వెంకట సత్యనారాయణ, అరిగెల బలరామమూర్తి, గూడాల ఫణి, రవణం రాము, ఉందుర్తి సత్యనారాయణ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా

- దళితుల భూములపై తాత్సారం తగదు సిపిఎం జిల్లా కన్వీనర్ వెంకటేశ్వరరావు




**అల్లవరం,పెన్ పవర్ మార్చి 28:**అల్లవరం మండలం,తుమ్మలపల్లి గ్రామ దళితులకు కొమరగి పట్నంలో ప్రభుత్వం ఇచ్చిన భూములు ఆక్రమణపై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ వెంకటేశ్వరరావు పాల్గొని అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గత నెలలో ఇదే సమస్యపై ఆందోళన చేపట్టినప్పుడు, భూముల వివరాలు తమ వద్ద అందుబాటులో లేవని తహశీల్దార్ చెప్పడం అత్యంత హాస్యాస్పదమని పేర్కొన్నారు. ప్రభుత్వ రికార్డులు నిర్వహించాల్సిన బాధ్యత కలిగిన అధికారి, సమాచారం లేదనడం బావ్యం కాదు అన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు నోటీసులు జారీ చేసినా, స్థానిక రెవెన్యూ యంత్రాంగంలో చలనం లేకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఆక్రమణకు గురైన దళితుల భూములను తక్షణమే స్వాధీనం చేసుకుని అసలైన లబ్ధిదారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు ఈ సమస్యపై జాతీయ కమిషన్ కు తుమ్మలపల్లి గ్రామ దళితులు ఆశ్రయించగా తక్షణం సమస్య పరిష్కారం చేయాలని దళితుల భూములపై సమగ్ర విచారణ చేపట్టి నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కి నోటీసులు ఇవ్వడం జరిగిందని జాతీయ్య ఎస్సీ కమిషన్ ఆదేశాల మేరకు పారదర్శకమైన నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపాలని డిమాండ్ చేసారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు. ఈ ధర్నాలో బాధిత కుటుంబాలు కు చెందిన సి. హెచ్. వీరప్రసాద్, బల్ల. శ్రీనివాస్,యలమంచిలి. మోహనరావు,కుంచె. రెడ్డిబాబు,కాట్రూసత్యనారాయణ,కుసుమే. మణి రత్నం,యలమంచిలి రమేష్ బాబు,గెడ్డంరవికుమార్,పరమట శ్రీను,కుంచె. సురేష్,కుంచెరెడ్డి, యలమంచిలి,శ్రీను,శెట్టిబత్తుల సురేష్,ఉల్లూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

